


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com


సోమవారం 02- డిసెంబర్- 2024









POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
amazon prime video | hungama | MX PLAYER | airtel xstream | Vi
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES | URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper





ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 02- డిసెంబర్- 2024


## స్టైల్ ఐకాన్ గా మెరిసిన సోనమ్ కపూర్

సోనమ్ కపూర్ మరోసారి బాలీవుడ్ ఫ్యాషన్ ఐకాన్ అని నిరూపించింది. తాజాగా ఆమె పచ్చటి గౌన్‌లో మెరిసి అభిమానుల ప్రశంసలు పొందింది. ఆమె నటించిన క్రైమ్ థ్రిల్లర్ బ్లైండ్లో అంధ పోలీస్ ఆఫీసర్ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సోషల్ మీడియాలో WICKED HOTఅని క్యాప్షన్‌తో షేర్ చేసిన ఫోటోకు భారీ స్పందన వచ్చింది.



## "మహేష్ బాబు డబ్బింగ్ ఎంజాయ్ చేశారు" - నమ్రతా



డిసెంబర్ 20, 2024న విడుదలకు సిద్ధమైన ముఫాసా: ది లయన్ కింగ్లో మహేష్ బా బు ముఫాసా పాత్రకు వాయిస్ అందించారు. నమ్రతా శిరో ద్కర్ ప్రత్యేక ఈవెంట్‌లో ట్రైల ర్ మరియు పోస్టర్‌ను విడుదల చేయగా, ట్రైలర్‌కు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. సత్యదేవ్ టాకా పాత్రకు, అలీ టిమోన్ పాత్రకు, బ్రహ్మానందం పుంబా పాత్రకు డబ్బింగ్ చెప్పారు. డిస్నీ లైబ్రెరీలో వాయిస్ భాగమవడం గొప్ప గౌరవమని సత్యదేవ్, అలీ అన్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ప్రేమిస్తారని ఆశిస్తున్నారు.

## అక్కినేని నాగేశ్వరరావు గారి 'శ్రీ సీతా రామజననం'కు 80 వసంతాలు




నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు కథానాయ కుడిగా నటిం చిన తొలి చిత్రం శ్రీ సీతారా మజననం 80 ఏళ్లు పూర్తి చేసు కుంది. ఈ చిత్రంతో అతి పిన్న వయస్కుడైన కథానాయకుడిగా చరిత్ర సృష్టించిన ఎయన్నార్, శ్రీరాముడి పాత్రలో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలి చారు. ఘంటసాల బలరా మ య్య దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పద్యాలను స్వయంగా పాడిన ఏకైక నటుడిగా గుర్తింపు పొందారు. 80 ఏళ్ల క్రితం ప్రా రంభమైన ఆయన సినీ ప్రయా ణం కోట్లాదిమందికి స్ఫూర్తిగా నిలుస్తూ, భారతీయ సినీ చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీ యంగా నిలుస్తోంది. ఎయన్నార్ వారసత్వం తరతరాలకు వెలుగునిచ్చే దీపస్తంభంలా ప్రసిద్ధి చెందింది.

## మార్చి 2025 నుంచి రెగ్యులర్ షూటింగ్



మెగాప్రిన్స్ వరుణ్ తేజ్, డైరెక్టర్ మేర్లపాక గాంధీ కొత్త ఎంటర్‌టైనర్ కోసం జతకట్టారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీగా నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 2025 నుంచి షూటింగ్ మొదలవు తుంది. ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్‌లో వరుణ్ తేజ్ యూనిక్ పాత్రలో కనిపించను న్నారు. త్వరలో చిత్రానికి సం బంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి.

## యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా సమర్పణలో తెరకెక్కిన సునామీ కిట్టి 'కోర' ఇంటెన్స్ ఫస్ట్ లుక్



ఇండియన్ స్క్రీన్స్‌పై యాక్షన్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను కోర చిత్రం మరోస్థాయికి తీసుకెళ్లనుంది. యాక్షన్ ప్రిన్స్ ధృవ సర్జా సమర్పణలో ఒరటాశ్రీ తెరకెక్కించిన ఈ సినిమాలో సునామీ కిట్టి, చరిష్మా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ హై-ఓక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి నిదర్శనమిచ్చింది. ఈ చిత్రంలో ఎం.కె మాత, నీనాసం అశ్వత్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫీ అందించగా, బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు.




www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | సోమవారం 02- డిసెంబర్- 2024


